# స్థానికం REGIONAL NEWS



వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## అకాల వర్షంతో రైతులు ఆగం



**ప్రజాపక్షం/వాజేడు:** వాతావరణం మార్పులతో కారణంగా ఆదివారం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు, అకాల వర్షం పడడంతో రైతులను ఆందోళన గురిచేసింది. వాజేడు మండల కేంద్రంలో ఒకసారిగా రాళ్ల వర్షం పడడంతో రైతులు కల్లాలలో ఆరబోసిన పంటను తడవకుండా కాపాడుకునేందుకు అప్పటికప్పుడు పరదాలు కప్పినప్పటికీ కళ్ళల్లో ఉన్న మిర్చి వర్షానికి తడిచి కొంత నష్టం రైతులకు మిగిల్చింది. అకాల వర్షం వల్ల రైతులు చేతికొచ్చిన పంట తడవడంతో రైతులకు కన్నీరు మిగిలిస్తుంది.ఈ మార్పు వల్ల రైతుల ఆందోళనకు గురవుతున్నారు.

## కరెంటు తక్షణమే ఇవ్వాలి

సిపిఐ జిల్లా బాధ్యులు అక్క పెల్లి రమేష్




**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లోని గరీబ్ బస్తీ కాలనీలోని గుడిసెల్లో ఉంటున్న ప్రజలకు ఇంటి నెంబర్లు కేటాయించి, విద్యుత్ సరఫరా చేపట్టాలని సిపిఐ జిల్లా బాధ్యుల అక్కపెల్లి రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పాత తహసీల్ కార్యాలయంలో ఆవరణలో ఆదివారం అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 20 రోజులకు చేరుకున్నాయి. దీక్షలనుద్దేశించి జిల్లా బాధ్యుల అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర నాయకులు ముఖ్యఅతిథిగా అక్క పెల్లి రమేష్ హాజరై మాట్లాడుతూ నర్సంపేట నగరం వరంగల్ రోడ్‌లోని 813 సర్వే నెంబర్లు గత నాలుగు సంవత్సరాలుగా నిలువ నీడ లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల నిరుపేదలు గుడి సెలు వేసుకొని అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆపేద ప్రజలకు తక్షణమే కరెంటు ఇంటి నెంబర్లు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, జాతీయ నాయకులు అందే రవి, జలగంరమేష్, జిల్లా మునిగే యాకుబ్, కొడాలసదయ్య దామెర సుధాకర్‌రాజ చారి, యాకయ్య, సమ్మక్క, సరోజన, సారమ్మ, సుధారణ, భూబా, యాకూబ్, సారంగం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలంటే ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని స్టేషన్‌ఘనపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తీగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఎపిఎం కటకం రవీందర్, సిసిలు సోమయ్య, శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు జైపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, నాయకులు శ్రీనివాస్, స్వామి, కుమార్, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఓ వరం

సెలవు రోజూ కూడా దరఖాస్తులు స్వీకరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యో గులకు వరమని, వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహు ల్ శర్మ సూచించారు. దరఖాస్తులు స్వీకరణకు 14న చివరి రోజు కావడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవ కాశం ఉన్నందున ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌లు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. 14 సెలవు అయినప్పటికీ పథకానికి చివరి తేదీ కావడంతో దరఖాస్తులు చేయడానికీ పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులు కొరత రాకుండా తగినన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తుదారులకు దరఖాస్తు ముట్టినట్లు రశీదులు ఇవ్వాలని, వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్ చేయడంతో పాటు జాగ్రత్తగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం /హనుమకొండ :** యుపిఎస్‌సి ద్వారా నిర్వహిస్తు న్న సిడిసి, ఎన్‌డిఎ, ఎన్ఎ పరీక్షలను హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీ ణ్య ఆదివారం సందర్శించారు. ఈ పరీక్షా కేంద్రంలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడి గి తెలుసుకున్నారు. ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు పరీక్ష రాస్తుండగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అగ్నిమాపకశాఖ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హనుమకొండ:** దేశవ్యాప్తంగా 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆది వారం ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాల గురి ంచి హనుమకొండ జిల్లా అగ్నిమాపక అధికారి కొండం జయపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, కోల్డ్ స్టోరేజీలు, పరిశ్రమలు, మొద లైన వాటిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరుగు తుందన్నారు. పలు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తామన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు హనుమకొండలోని అగ్నిమాపక కేంద్రం 8712699304, 8712699305, పరకాల అగ్ని మాపక కేంద్రం 8712699 306, 8712699307 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. అగ్ని ప్రమాద సమాచారం త్వరగా తెలియజేస్తే ప్రమాద నష్టం ఎక్కువగా జరగకుండా చూడవచ్చునని ప్రజలకు సూ చించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అగ్ని మాపక కేంద్ర అధికారులు ఎల్.దయాకర్, వి.భద్రయ్య, హనుమకొండ పరకాల అగ్ని మాపక కేంద్రాల ఇతర అధికారులు, సిబ్బంది, తదితరవులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంతోనే సమానత్వం

మహనీయుల బాటలో నడవటం హర్షణీయం

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



14న అంబేద్కర్ జయంతి

**ప్రజాపక్షం/వరంగల్‌ప్రతినిధి:** సామాజిక, ఆర్థిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుల బాటలో నడవటం హర్షనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. మహనీయులైన మహా త్మాజ్యోతిరావు పూలే, బాబుజగ్జీవన్‌రావ్, భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్‌ల జయంతులను పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండ అదాలత్ సెంటర్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జంక్షన్ వరకూ మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ సత్య శారద జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని అభినందించారు. రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ అందించారని, రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఆచరించాలని, సమానత్వాన్ని సాధించటం, ప్రజా స్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరికి బాధ్యత అని గుర్తు చేశారు. జై బాపు.. జై భీమ్..జై సంవిధాన్ నినాదంతో సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. పూలే, అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత చరిత్రలు పిల్లలకు తెలుపాలన్నారు. జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్‌రావు మహనీయుల బాటలో పయనించి హక్కులను, బాధ్య తల ను గుర్తు చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిఒ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్‌రావు, జిల్లా వ్యవస్యాయాధికారి అధికారి అనురాధ, మురళీధర్ రెడ్డి , వరంగల్ జిల్లా టీజీఓ అధ్యక్ష కార్యదర్శులు, జడ్పి సీఈఓ రాం రెడ్డి , డిఆర్‌డిఒ కౌసల్యదేవి, అడిషనల్ పిఆర్ఓ ప్రేమలత, ఆసనాల శ్రీనివాస్, గురుకుల అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు రౌతు అజయ్ కుమార్, తహశీల్దార్ నాగరాజు,వ్యవసాయ శాఖ నుండి శ్రీప్రియ ,పవిత్ర ,కమలాఖర్, పోల్ రాజు ,జీవనజ్యోతి ,యాకయ్య, హరిప్రసాద్ , టిజిఓ అనుబంధ పలు ఉద్యోగ సంఘ నేతలు కూమర స్వామి,రఘుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సోగాల అంజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

14న భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం 9.30 గంటలకు వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ యందు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాంకరణ, అనంతరం , కాకతీయ మెడికల్ కళాశాలఎన్‌ఆర్‌ఐ ఆడిటోరియంలో ఉత్సావ సభ నిర్వహించబడుతుందన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సరిహద్దుల్లో బీరమయ్య జాతర

అధిక సంఖ్యలో పాల్గొన్న మూడు రాష్ట్రాల భక్తులు

భక్తులతో కిటకిటలాడిన ఆలయం



**ప్రజాపక్షం/వాజేడు:** తెలంగాణ చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతమైన లొట్ట పెట్ట గండిలో వెలిసిన బీరమయ్య జాతరను ఆదివారం గిరిజన సంప్రదాయ ప్రకారం జాతర నిర్వహించారు. లొట్టపిట్ట గండి ప్రాంతం భక్తులతో కిక్కిరిసింది. ఈ బీరమయ్య జాతరను తిలకించడానికి తెలంగాణ చతిస్‌ఘడ్, మధ్యప్రదేశ్ మూడు రాష్ట్రాల భక్తులు హాజరు కావడంతో లొట్ట పిట్ట గండి జన సం దోహంలో మునిగింది. శనివారం రాత్రి పూజారులు కృష్ణాపురం, కడేకల్, పెద్ద గంగారం, గ్రామాల నుంచి గిరిజన సంప్రదాయ ప్రకారం దేవర్లను గుట్టల పైకి తీసుకొచ్చారు. గోదావరి స్నానం అనంతరం బీరమాయ్యాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఆదివాసి నృత్యాలు, శివశక్తుల పూనకాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ఆదివారం వారాంతపు సెలవు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి కాలినడకన వెళ్లి గుట్టపై కొలువుదిరిన భీష్మ శంక రుడికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, తలనిలాలు మొక్కలు సమర్పించుకొని, దర్శించుకున్నా రు. గోదావరి అవతల ప్రాంతమైన ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, దేవదూల ప్రాంతాల నుండి గోదావరిపై నాటు పడవల ద్వారా చేరుకున్నారు. అలాగే తుపాకుల గూడెం లక్ష్మి బ్యారేజ్ మీద నుండి కాలినడకన చేరుకొని భక్తులు బీరమయ్యను దర్శించుకున్నారు. అలాగే పేరూరు వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు వడదెబ్బ తగలకుండా ఒఆర్ఎస్ ప్యాకెట్లు ఈ సందర్భంగా వారు అందజేశారు.

## కాల్పులు విరమించుకోవాలి

శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలి

మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగరం తిరుపతయ్య



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులు చేస్తున్న ఎదురుకాల్పుల విరమణ వెంటనే విరమించుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనగరపు తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో భారత ప్రభుత్వం మావోయిస్టుల మధ్య కాల్పుల విరమణ శాంతి చర్చలు, అనే అంశంపై, శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో, రౌండ్ టేండ్ సమావేశం నిర్వహి ంచారు.ఈ సమావేశానికి రాదండి దేవేందర్, విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షుడు, అధ్యక్షత వహించగా, మానవ హ క్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగరం తిరుపతయ్య ముఖ్య అతిథిగా హాజరై, భారత ప్రభుత్వం మావోయిస్టులు, బేషరతుగా కాల్పుల విరమణ చేయాలని డిమాండ్ చేశారు. ఇటు ప్రభుత్వం, అటు మావోయిస్టుల మధ్య ఆదివాసీలు మరణిస్తున్నారని రెండు వైపులా కాల్పుల విరమణ చేసి అన్ని సమస్యలను శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరిం చుకోవడానికి మావోయిస్టులు,కేంద్రప్రభుత్వం ముందుకు రావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈరౌండ్‌టేండ్ సమావేశంలో జర్నలిస్టు, దుర్గా ప్రసాద్ పాల్గొని చర్చల నేపథ్యం గురించి చెప్పారు. మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరం గల్ జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి కర్ణాటకపు సమ్మయ్య మాట్లాడుతూ, భారత ప్రభుత్వం అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి గెంటివేసి అందులో ఉన్న ఖనిజ సంపదను ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి కుట్ర పన్ను తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకు రమేష్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి, మారెపల్లి మల్లేష్, మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రగిరి శంకర్, రైతుకూలీ సంఘం,రాష్ట్ర కమిటీ సభ్యులు,మండల యుగేందర్, సిపియు ఎస్ఐ జిల్లా కమిటీ కార్యదర్శి వావిలాల లక్ష్మన్, గట్ల రాజయ్య, ములుగు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు ముంజాల బిక్షపతి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి పార్వతి, సొతుకు ప్రవీణ్, మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ నాయకులు వైనాల రవి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, అజ్మీరా జంపన్న, యువైఎఫ్ఐ నాయకులు అక్కలబాపు తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు రద్దు చేయాలి

సిసి ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టాలి

పసునూరి యశోద, గణిపాక ఇంద్ర డిమాండ్

ప్రభుత్వ భూములను రక్షించాలని పోరాడితే తప్పు ఎలా?



**ప్రజాపక్షం/నర్సంపేట:** అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో బనాయించిన అక్రమ కేసులను వెంటనే రద్దు చేయాలని భూ పోరాట కమిటీ నాయకులు పసునూరి యశోద, గణిపాక ఇంద్ర డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని రాం నగర్‌లోని భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట అక్రమ కేసులపై నిరసన వ్యక్తం చేసి, వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ స్థలాన్ని రక్షిం చాలని భూ పోరాట కమిటీ రామ్ నగర్ నేతృత్వంలో గత కొన్నేళ్లుగా పోరాటాలు జరిగాయని, 2010లో దళితులు రిలే నిరాహార దీక్షలు చేసి గుడిసెలు వేశారని తెలిపారు. అప్పటి జాయింట్ కలెక్టర్ వాకటి కరుణ ఈ స్థలాన్ని సందర్శించి భూమిని పరిరక్షిస్తామని హామీని ఇచ్చారన్నారు. సర్వే చేపట్టి నాలుగెకరాల ఆరు గుంటల మొత్తం స్థలం చుట్టూ హద్దులు కూడా పాతి అధికారులు కాపాడడానికి చర్యలు చేపట్టారని తెలిపారు. 2010లో అప్పటి తహసీల్దార్ అవినీతికి పాల్పడి పాత దరఖాస్తు ఆసరా చేసుకుని దొడ్డి దారిలో పిఓటి యాక్ట్‌కు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేశారన్నారు. పిఓటి యాక్ట్ ప్రకారం అసైన్డ్ దారుల నుంచి మరొకరికి బదిలీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి ఈరెగ్యులరైజ్‌ను రద్దు పరచాలన్నారు. వెంటనే దళితులపై పెట్టిన ఈ అక్రమ కేసులను పోలీసు అధికారులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సెలవు దినాలను చూసి ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ స్థలంలో నిర్మాణం చేస్తున్నారని, మున్సిపాలిటీ అధికారులు ప్రేక్షకులుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే అనుమతులేని కట్టడాలను తొలగి ంచాలన్నారు.భూపోరాట కమిటీ బాధ్యులు బోడ లక్ష్మి, వరమ్మ, కంజెర్ల, మంగమ్మ, వెల్పు గొండ రాజు, గొర్రె శాంతి బాబు, మంద సుధాకర్, బాణాల భాస్కర్, మంద కల్పన, బొడ సంజీవ, బిర్రు రాజు,భారతి పాల్గొన్నారు.

## రజతోత్సవ సభతో నిండుకుండలా మారనున్న ఎల్కతుర్తి మండలం



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండలం చింతలపల్లిలో బిఆర్‌ఎస్ 25 ఏళ్ల పండుగ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్సీ మధుసూదనచారి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఒడి తల సతీష్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించడంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్‌దే అని అన్నారు. 27వ తేదీన కేసీఆర్ మాటల కోసం యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్, ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ ప్రసాద్ ఆలోచన విధానం ఆదర్శనీయం

ప్రధాన వక్త మెట్టు రవీందర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** కెఎస్ఆర్ జి ప్రసాద్ ఆలోచన విధానం ఆదర్శనీయమని ప్రధాన వక్త మెట్టు రవీందర్ అన్నారు. ఎక్సైజ్ కాలనీ, హనుమకొండలో ప్రముఖ నవలాకారుడు అంపశయ్య నవీన్ స్వగృహంలో మిత్రమండలి, రుద్రమ సాహిత్య సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కెఎస్ఆర్ జి ప్రసాద్ జీవితం, కృషి వర్తమాన ప్రాసంగికత గ్రంథావిష్కరణ నిర్వహించారు. రుద్రమ సాహిత్య సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షురాలు అనిశెట్టి రజిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డా. అంపశయ్యనవీన్ గ్రంథావిష్కరణ చేసి మాట్లాడూతూ ప్రసాద్ విలువలతో కూడిన జీవి తాన్ని గడిపారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త మెట్టు రవీందర్ మాట్లాడుతూ నేటి సంక్షిప్త వర్తమాన సంద ర్భంలో కెఎస్ఆర్ జి.ప్రసాద్ జీవితం కృషి అనే పుస్తకావిష్కరణ జరగడం చాలా సముచితమైనదని, భిన్నాభిప్రాయాలను అణిచివేస్తూ ఏకీకృత అభిప్రాయానికి మొత్తం సమాజాన్ని ఐజాక్ చేస్తున్న నేటి రాజకీయ సందర్భంలో ప్రసాద్ ప్రజా స్వామిక ఆలోచన విధానం గురించి తెలుసుకోవడం దానిని మనమందరం అలరుచుకోవడం నేటి సామాజిక అవసర మన్నారు. అలాగే మనందరి ఉమ్మడి శత్రువు అయినా ఫాసిజాన్ని ఓడించడానికి , ఒక విశాలమైన ఐక్య సంఘటన నిర్మి ంచడానికి ప్రేరేపించే వ్యక్తిత్వం కెఎస్ఆర్ ప్రసాద్‌దని పేర్కొన్నారు. అనంతరం ప్రసాద్ కుమారుడు డా. సతీష్ చంద్ర మాట్లాడారు. అతిథులుగా మిత్రమండలి కన్వీనర్ విఆర్ విద్యార్థి, తెరసం అధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా కొమ్రాజు రామలక్ష్మి ప్రసాద్ జీవితాన్ని పరిచయం చేశారు. సాహితీవేత్తలు నాగిళ్ళ రామశాస్త్రీ, పి.చందు, బిల్ల మహేందర్, చందనాల సుమిత్రాదేవి, డి శశికిరణ్, శ్యామల, అంజనీదేవి, సింగరాజు రమాదేవి, ఆకునూరు విద్యాదేవి, మదనపల్లి కిష్టయ్య, సంపత్‌రెడ్డి మెట్టు మురళీధర్, సదాశివరావు, ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల అన్ని అవసరాలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ

నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి

నెక్కొండ మండలంలోని తోపనపల్లిలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొ ండ మండలంలోని తోపనపల్లిలో ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పలు కార్యక్రమాలు పథకాలు ప్రారం భించిందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజల అన్ని అవసరాలు తీర్చుటలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. తోపానపల్లి లో ప్రారంభించిన ఈ సబ్ సెంటర్ ను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకు లు చల్ల పాపిరెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, మాంకాల రత్నం, పోలిశెట్టి భాను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాం త్, సముద్రాల కనకయ్య, ఆవుల శ్రీనివాస్, భాను, శ్రీధర్, రామారావు రాము, తోపానపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరయ్య, నారాయణ, వెంకటయ్య, నాగిరెడ్డి, తిరుమ ల, మైబు, వెంకన్న, శివశంకర్ పాల్గొన్నారు.

## యాదవుల ఆత్మగౌరవానికి ఉద్యమిద్దాం

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్‌యాదవ్



**ప్రజాపక్ష/మరిపెడ:** యాదవుల ఆత్మగౌరవానికై ఉద్యమించాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మరిపెడలో యాదవ కులస్తులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యాదవులు వర్గాలుగా విడివిడిగా ఉంటే రాజ్యాధికారం రాదని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తేనే రాజకీయంగా ఎదుగుతామని, రాజ్యాధికారం సాధిస్తామని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా ఉద్యమ పోరాటం చేస్తామని యాదవులకు రాజ్యాధికారం వచ్చే వరకూ ఉద్యమాలు చేస్తామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ స్థానాల్లోనే కాక జనరల్ కేటగిరిలోనూ అవకాశం ఉన్న ప్రతి చోట యాదవులు పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామగ్రామాన దొడ్డి కొమరయ్య విగ్రహాలు నెలకొల్పి స్ఫూర్తి నింపుతామని అన్నారు.అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి యాదవులకు తెలంగాణ ప్రభుత్వం రూ.3వేలు పెన్షన్ ఇవ్వాలని, గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని గొర్రెలు మేపుకునేందుకు కేటాయించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ యాదవ కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి జిలా గౌరవ సలహాదారులుగా బోర రంగయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులుగా కల్లంచర్ల తిరుపతయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంపల్లి శ్రీనివాస్‌యాదవ కార్యదర్శిగా దొడ్డ ఉపేందర్, కోశాధికారిగా ఏల్పుల లింగయ్య, ఉపాధ్యక్షులుగా కొమ్మనబోయిన వెంకన్న, మీడియా కోఆర్డినేటర్‌గా భరత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగరపు రోశయ్య, రాష్ట్ర కమిటి సభ్యులు బోర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## ఎమ్మెల్యే కోరం తండ్రి సంవత్సరీకంలో పాల్గొన్న ఎంపి రామ సహాయం



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య సంవత్సరీకంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఐడిసి ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, డిసిసిబి బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మం హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నావాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి కృషి:ఎంపి



**ప్రజాపక్షం/కారేపల్లి:**రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి అన్నారు. ఆదివారం కారేపల్లి మండలంలోని గాంధీపురం రైల్వే గేటు వద్ద కాసేపు ఆగారు. ఈసందర్భంగా రైల్వే గేటును, పరిసరాలను ఆయన పరిశీలించారు. కారేపల్లి మండలంలోని ప్రజలకు రైల్వే ప్రయాణ సౌకర్యాలు అందుబాటులో లేవని, గతంలో నడిచిన కొన్ని రైల్లు నిలుపుదల చేయడం వల్ల అసౌకర్యంగా ఉందని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా స్పందించిన ఎంపి మాట్లాడుతూ రైళ్ల పునరుద్ధరణ కోసం పార్లమెంట్‌లో ప్రస్తావించి, కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:**రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగొండ మండలం లోని పండ్రేగిపల్లి గ్రామం కు చెందిన షేక్ సోహెల్ (25) అనే యువకుడు సూర్యాపేట జిల్లా లోని మఠంపల్లి లో బంధువుల ఇంటికి బైక్‌పై వెళ్తున్నాడు. ఆదివారం తెల్లవారు జామున నేలకొండపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ కాలేజీ సమీపం లోకి రాగానే జాతీయ రహదారి పై మరమ్మతుల కోసం ఆగి ఉన్న ట్రాక్టర్‌ను డీకొట్టింది. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం కు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు. కాగా ట్రాక్టర్ యాజమాని పై కేసు నమోదు చేశారు.

## 'వనజీవి' రామయ్య మరణం ప్రకృతికి తీరని లోటు

**ప్రజాపక్షం/బూర్గంపాడు:**వనజీవి రామయ్య మరణం ఈ ప్రకృతికి తీరని లోటు అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొల్లు సాంబశివరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వనజీవి రామయ్యకు ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని, ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులను సైతం ఎదుర్కొ ని, కోటి మొక్కలను నాటి, సంరక్షించిన మహానుభావుడని కొనియాడారు. ప్రకృతి మాత ఒడిలో సేద తీరుతున్న ధన్యజీవి పద్మశ్రీ వనజీవి రామయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అ న్నారు. ప్రకృతి సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమకు వీలైనన్ని మొక్కలు నాటి, వాటిని సంరక్షించడమే వనజీవి రామయ్యకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈసందర్భంగా రామయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

**ప్రజాపక్షం/చంద్రుగొండ:**రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కో సం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా కోరారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజుల తరబడి ఇబ్బందులు పడుతూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడాఇకి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. అందుకే గడువు పెంచాలని కోరారు.

## అకాలవర్షం..అన్నదాతకు నష్టం



**ప్రజాపక్షం/సుజాతనగర్:**అకాల వర్షం రావడంతో అన్నదాతకు నష్టం వాటిల్లింది. ఈ వారంలో రెండోసారి వర్షం రావడంతో అన్నదాతలను నిండా ముంచింది. వరి, మొక్కజొన్న, మిర్చి రైతులకు నష్టం జరిగింది. మొక్కజొన్న రైతులు కంకి ఏర్పడి కోత దశకు వచ్చింది. పంట చేనులోనే కూలీలతో మిర్చి కోతలు జరుగుతున్నాయి. చాలామంది కల్లాల్లో ఆరబెట్టి తాలూ కాయాలను ఏరుతున్నారు. సాయంత్రం వేళలో వర్షం రావడంతో కళ్ళల్లో ఆరబోసిన మిర్చి కుప్పలపై నల్ల పట్టాలను కప్పి పంట తడవకుండా జాగ్రత్త పడుతున్నారు. యాసంగి పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు రావడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా ఉక్కపోతతో ఎండ వేడిమి కి తట్టుకోలేక అల్లాడిన జనం ఒక్కసారి వాతావరణం చల్లబడి వర్షం రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

## చెరువు గండి పూడ్చివేత

**ప్రజాపక్షం/చింతకాని:**మండల పరిధిలోని నాగులవంచ రామసముద్రం చెరువు కట్టకు గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం గండి పెట్టారు.దీంతో నీరంతా వృధాగా పోతుంది. నీటిపారుదల శాఖ ఈఈ రామకృష్ణ , డీఈ రాంప్రసాద్‌లు అక్కడికి చేరుకుని గండిని పూడ్చి వేయించారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువు కట్టలకు గండి పెట్టి నీటిని విడుదల చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈఈ హెచ్చరించారు.

## వ్యక్తిపై దాడి

**ప్రజాపక్షం/చింతకాని:**మండల పరిధిలోని పందిళ్లపల్లికి చెందిన అలవాల నరేష్‌పై కుటుంబ కలహాలతో ఏపీలోని గంపలగూడెం మండలం నెమలి గ్రామానికి చెందిన అతని బావమర్ది చీపు నరేష్, అతని బంధువు అలవాల నరసింహారావులు దాడి చేసి గాయపర్చారు. భాధితుడి పిర్యాదు మేరకు చింతకాని ఎస్సై నాగులమీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.140.75కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ సిఎం శంకుస్థాపన



**ప్రజాపక్షం/మధిర :** మధిర మండలంలో రూ. 140.75కోట్లతో నూతనం చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క శంకుస్థాపన చేశారు. మధిరలో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.128కోట్ల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వంగవీడు గ్రామంలో వంగవీడు నుండి నక్కలగరుబు వరకు రూ.5.25కోట్లతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు, కృష్ణాపురం గ్రామంలో కృష్ణాపురం నుండి భవాన్లపురం వరకు రూ.3కోట్లతో, ఆత్కూరు గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నుండి మస్లింకాలనీ వయా పిల్లిగుట్ట వరకు రూ.4 .50కోట్లతో చేపట్టనున్న బిటి రోడ్ల నిర్మాణ పనులకు డిప్యూటీసిఎం భట్టివిక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రభుత్వం పనిచేయటం జరుగుతుందని తెలిపారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ శ్రీజా, ఆర్‌డిఓ నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ సంపత్, మధిర తహశీల్దార్ రాంబాబు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాకూ న్యాయం చేయండి

ఉప ముఖ్యమంత్రితో శైలో బంకర్ బాధితులు..

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** శైలో బంకర్ తో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, పలు అనారోగ్య సమస్యల బారినపడి, తమ ప్రాణాలు పోతున్నాయని మాకు న్యాయం చేయాలంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం కిష్టారం శైలో బంకర్ బాధితులు కలిసి మొరపెట్టుకున్నారు. సింగరేణి శైలో బంకర్ కాలుష్య సమస్య పరిష్కరించాలని కోరుతూ గత నెలలో 30 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టామని, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హామీతో ధర్నా విరమించామన్నారు. తమకు శాశ్వత పరిష్కారం చూపాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క త్వరలోనే కిష్టారం వస్తానని, బిసి, అంబేద్కర్ కాలనీలలో పర్యటిస్తానని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి హామీతో హర్షించిన కాలనీ కమిటీ సభ్యులు భట్టిని శాలువాతో ఘనంగా సత్కరించారు. భట్టీని కలిసిన వారిలో కమిటీ సభ్యులు కదారి మదీనా, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, వాడపల్లి కోటేశ్వరరావు, బరగడ నరేంద్ర, రామాల నాగమణి, పాలకుర్తి రత్తమ్మ, ఎస్.కె జాన్ బి, పాలకుర్తి ప్రసాద్ (జె.డి), మారోజు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వనజీవికి కన్నీటి వీడ్కోలు...

పాడెమోసిన తహసీల్దార్ రాంప్రసాద్, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి

వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, ప్రజలు

రామయ్య గుర్తుగా మొక్కను నాటిన అటవీశాఖ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:**పద్మశ్రీ వనజీవి రామయ్య అంతిమయాత్ర వేలాదిగ తరలివచ్చిన అభిమానులు, ప్రజల జేజేలు, అశ్రునయనాలు కన్నీటితో తుది వీడ్కోలు పలికారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల కన్నీటి రోధనల నడుమ ఇసుకేస్తే రాలని జనసమూహం తోడుగా కొనసాగింది. రామయ్యను కడసారి చూడటానికి ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి అనేక మంది సామాజికవేత్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా రామయ్య పాడెను తహశీల్దార్ రాంప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి మోసారు. అనంతరం రామయ్య పార్థివ దేహాన్ని ప్రభుత్వ ప్రత్యేక వాహనంలో స్మశాన వాటిక వరకు అధికారులు తరలించారు. రెడ్డిపల్లి స్మశాన వాటికలో రామయ్య అంత్యక్రియలు నిర్వహించగా.ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు వనజీవి రామయ్య గుర్తుగా మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్‌సింగ్, ఎఫ్‌డిఓ శ్రీనివాస్‌రెడ్డి, అధికారిణి వి. మంజుల, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బిటిపిఎస్ అధికారులు...!

కమీషన్లకు కక్కుర్తి పడి తడిసిన యాష్‌ను పరిమితి మించి లారీల్లో లోడింగ్ చేసి అమ్ముకుంటున్న వైనం!

సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి...

**ప్రజాపక్షం/మణుగూరు:**మణుగూరు బిటిపిఎస్ నుండి యాష్ ను కమీషన్లకు కక్కుర్తి పడి అమ్ముకుంటున్న బిడిపిఎస్ అధికారులు. బిటిపిఎస్ ప్లాంట్ లో యాష్ ను ఎండబెట్టినాక రవాణా సరఫరా చేయాలా కానీ కమిషన్లకు కక్కుర్తి పడే బురద యాష్‌ను సుదూర ప్రాంతాలకి రవాణా చేస్తున్నారని మణుగూరుకు ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ఈ బూడిద యాష్ వల్ల సదురు ప్రాంతాలకు ట్రాన్ఫర్ చేయడం వల్ల బూడిద రోడ్లకు ఇరువైపుల పడి ఎండిన తరువాత బైక్ మీద కార్ల మీద పాదాచారుల మీద దుమ్ము లేచి ఇబ్బంది పడుతున్నారు. ఇదంతా కమీషన్లకు కక్కుర్తి పడి బిటిపిఎస్ అధికారులు తమ సొంత సౌలభ్యం కొరకు అమ్ముకుంటున్నారన్నారు. ఈ యాష్ వల్ల చాలామందికి శ్వాసకోశ వ్యాధులు వచ్చి ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా బిటిపిఎస్ అధికారులు పద్ధతి మార్చుకో పోతే త్వరలోనే హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తానని అన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్

**ప్రజాపక్షం/ఏన్కూర్ :**ఈనెల 27వ తేదీన వరంగల్‌లో జరిగే తెలంగాణ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ కోరారు. ఆదివారం స్థానిక సాయితాగూర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజితోత్సవ సభ వాల్‌పెస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుందని అన్నారు. ఈ రాష్ట్రాన్ని పాలించే హక్కు ఒక్క కేసీఆర్‌కు మాత్రమే ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల పల్లెకు నీరిచ్చిన ఘనత టిఆర్ఎస్ దే అని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. సంవత్సర కాలం గడుస్తున్నా ప్రజాసమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బదావత్ బుజ్జి, మాజీ ఎంపిటిసి వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి నర్సమ్మ గౌడ్‌కు దొండపాటి నివాళి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:**ఇల్లందు పట్టణంలో రెండవ నెంబర్ బస్తీలో ఆదివారం నిర్వహించిన తాళ్లపల్లి నర్సమ్మ గౌడ్ దశదిన కర్మలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) హాజరై నర్సమ్మ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు నర్వనేని పుల్లారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## 25నఅఖిల భారత ఆదివాసి ఫోరం జిల్లా సదస్సు

**ప్రజాపక్షం/గుండాల :** ఈనెల 25న భద్రాచలంలో జరుగు అఖిల భారత ఆదివాసి ఫోరం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో సదస్సుకు జయప్రదం కోసం గోడ పత్రికలను ఆవిష్కరింపచేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్యం మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి యువకులు, విద్యావంతులు , మహిళలు అదిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని, ప్రభుత్వ, ప్రైవేటి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే ఇవ్వాలని కోరారు. జిల్లాలో గిరిజన యూనివర్సిటిని ఏర్పాటు చెయ్యాలని, ఆదివాసి చట్టాలని పకడ్బందిగా అమలుచెయాలని డిమాండ్ చేశారు. గిరిజన చట్టాలు ఎన్ని ఉన్నాదివాసీలకు వాటిని తుంగలో తొక్కేసూ నిరుపేద లకు తీరని అన్యాయం ప్రభుత్వం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి యువతరానికి ఆదర్శ నేత గిరిబాబు

**ప్రజాపక్షం/జూలూరుపాడు:**జూలురుపాడు మండలంలో నేటి యువతరానికి ఆదర్శప్రాయ, సుపరిచిత లీడర్ అతడే లకావత్ గిరిబాబు.మాచినేనిపేట తండాలో గిరిజన కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదుగుతూ సమాజంలో గుర్తింపు పొందిన నేటి మన మాస్ లీడర్ లకావత్ గిరిబాబు ఎవరికి అవసరం ఉన్నా తన వంతు సాయం చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ పేద వారికి తనవంతు సహాయంగా యువతరానికి, నిరుద్యోగ యువతకి ప్రైవేట్ కంపెనీలో అదే విధంగా నిరుద్యోగ ఆర్థిక సాయం చేస్తూ మన, తన అనే బేధాభిప్రాయాలు లేకుండా మాచినేనిపేట తండా గ్రామపంచాయతీలో రెండుసార్లు సర్పంచ్ గా ఓటమిలేని నేతగా గెలిచిన నాయకుడు లకావత్ గిరిబాబు.

## తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయింది

**ప్రజాపక్షం/ములకలపల్లి:**పర్యావరణం పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల మాజీ జెడ్‌పిటిసి సున్నం నాగమణి సంతాపం ప్రకటిస్తున్నారు. వృక్షో రక్షితిః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకొని, కోటికి పైగా మొక్కలు నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన పద్మశ్రీ వన జీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదని తెలిపారు. మొక్కల పెంపకం కోసం వన జీవిగా మారిన ధర్పల్లి రామయ్య జీవితం రేపటి భావితరాలకు ఆదర్శనీయమని అన్నారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కొనియాడారు.

## అడ్మిషన్ టెస్ట్ పేరుతో 'నారాయణ' భారీ దోపిడీ

*జిఓ నెం.1కు పాతరేస్తూ అడ్మిషన్ టెస్ట్..

*ఎంఆర్‌పి లేకుండా పాఠశాలలో పుస్తకాల విక్రయం..

*అడ్మిషన్ టెస్ట్‌ను అడ్డుకున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు..

*ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్న ఎంఇఒ

**ప్రజాపక్షం/సత్తుపల్లి:**చట్టాలకు తూట్లు పొడుస్తూ, చట్టాలు తమకు పనికిరావని, తాము చేసిందే చట్టం అనేలా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది కార్పొరేట్ విద్యాసంస్థ అయిన నారాయణ స్కూల్. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జీఓ నెంబర్.1 చట్టాన్ని అతిక్రమించి అడ్మిషన్ టెస్టుల పేరుతో భారీ దోపిడీకి పాల్పడుతుంది. ఆదివారం సెలవు రోజు సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో గల నారాయణ కార్పోరేట్ పాఠశాలలో, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తుండటంతో విషయం తెలుసుకున్న సత్తుపల్లి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ టెస్ట్ ను అడ్డుకుని స్కూల్ ముందు బైఠాయించి ఆందోళ చేపట్టారు. అనంతరం విధ్యాశాఖ అధికారికి టాస్మా సభ్యులు ఫిర్యాదు చేశారు. తక్షణమే పాఠశాల వద్దకు చెరుకున్న విద్యాశాఖాధికారి నక్కా రాజేశ్వరరావు అడ్మిషన్ టెస్ట్ కు సంబంధించిన క్వశ్చన్, ఆన్సర్ల పేపర్లు స్వాధీనం చేసుకున్నారు. తన దృష్టికి ఇప్పుడే వచ్చిందని విషయాన్ని ఉన్నాధికారుల దృష్టి కి తీసుకెళ్ళి పాఠశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా టాస్మా సభ్యులు మాట్లాడుతూ నారాయణ పాఠశాల అడ్మిషన్ టెస్ట్ పేరుతో భారీ దోపిడికి పాల్పడుతుందని, సత్తుపల్లిలో విధ్యార్థులకు అడ్మిషన్ ఇచ్చి, విజయవాడ లాంటి నగరాల్లో చదివించేలా విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ, స్కూల్ బ్యాగ్ నుండి పాఠ్యా పుస్తకాల వరకు పాఠశాలలోనే అమ్మకాలు చేస్తూ భారీ దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. పాఠశాలలో ఎం.ఆర్.పి లేకుండా పుస్తకాలు విక్రయించటం నేరమని విద్యాశాఖాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది.. అన్నట్లు నారాయణ స్కూల్ పరిస్థితి ఉందని, విజయవాడలోని కార్పొరేట్ స్కూల్ ల్లో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్ధుల పేరు చెప్పి, సత్తుపల్లి పాఠశాలలో వచ్చినట్లు చాటింపు వేసుకుంటుందని టాస్మా సభ్యులు ఆరోపించారు. తక్షణమే నారాయణ స్కూల్ అనుమతులు రద్దు చేసి, కార్పొరేట్ విద్యాసంస్థల ఆటలు కట్టించాలని డిమాండ్ చేశారు.






## కెసిఆరే తెలంగాణకు శ్రీరామరక్ష

సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ నేత సండ్ర వెంకట వీరయ్య



**ప్రజాపక్షం/పెనుబల్లి:**కెసిఆర్ నే తెలంగాణకు శ్రీరామరక్ష అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం పెనుబల్లి మండ లం ముత్తగూడెం గ్రామ ంలో కర్నాటి భూమారెడ్డి మామిడి తోటలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో సండ్ర పాల్గొన్నారు. ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం సండ్ర మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలోబిఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. 27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.. పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లను ఇండ్లుగా మార్చారని, రెవిన్యూలో అంతా అయోమయంగా ఉన్నదని, ప్రభుత్వ కార్యక్రమాలను అన్ని సందిగ్ధంగా ఉన్నాయని తెలిపారు.కెసిఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని, రైతు బంధు లేదు, రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని తెలిపారు. తదనంతరం రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లక్కినేని అలేఖ్య, మండల పార్టీ అ ధ్యక్షుడు కనగాల వెంకటరావు, మండల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్ర తినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

